కథ

# లా..లా..లూ..

కందుకూరి రాజకుమారి

**ఆంధ్రభూమి దినపత్రిక ఉగాది కథలపోటీలో ఎంపికైన రచన**

"వగలోయ్ వగలు, తళుకు బెళుకు వగలు,

బావలూ..., మావలూ... బావలూ, మావలూ, బావలూ, మావలూ, బావలూ, మావలూ,

లాలాలూ... లాలాలూ... లాలాలూ, లాలాలూ, లాలాలూ..."

"అబ్బా బామ్మా, నీకెన్నిసార్లు చెప్పాలి, ఆ బీసీ నాటి పాటలు పెట్టద్దని. నేనసలే ఇంటర్వ్యూకి వెళ్ళాలి" కమల విసుక్కుంది.

"ఇది మరీ బాగుంది, నీ ఇంటర్వ్యూకీ, నేను పాటలు వినడానికీ సంబంధమేమిటీ చోద్యం కాకపోతే!" బామ్మ ముక్కున వేలేసుకుంది.

"బామ్మా! మాడర్న్‌గా లేకపోతే ఉద్యోగాలు రావటంలేదు, నేనెంత మాడర్న్‌గా ఉండాలనుకుంటానో నువ్వంత పాత పాటలు ఇంట్లో వినిపిస్తున్నావు. నేనిప్పుడు ఇదే పాట హమ్ చేసుకుంటూ ఇంటర్వ్యూకి వెళ్లాననుకో నాకుద్యోగం వచ్చినట్టే! ఒసేయ్- గీతా! మాంచి ఫాస్ట్ బీట్ ఇంగ్లీషు పాట వేసుకో!" అంటూ చెల్లికి చెప్పింది కమల.

పాట మారింది!

"అమ్మా! నాన్నా! బామ్మా! నాకుద్యోగం రావాలని దీవించండి" భక్తితో పెద్దల పాదాలకి నమస్కరించింది కమల.

"ఆల్ ది బెస్ట్ అక్కా!" అని హేండ్ షేక్ ఇచ్చింది గీత.

కమల ఇంటర్వ్యూకి బయలుదేరింది.

ooo

"మే ఐ కమిన్ సర్?" అంటూ లోపలికొచ్చింది కమల.

"ప్లీజ్ టేక్ యువర్ సీట్" అని కుర్చీ చూపించాడు జగన్నాథం. "నా పేరు జగన్నాథం, యూ కెన్ కాల్ మీ జగ్. ఈయన కోడ్, అదే కోదండం, ఆవిడ విల్ - అదే విజయలక్ష్మి..."

"హలో సర్, హలో మామ్" అంటూ అందరినీ విష్ చేసింది కమల.

"మిస్ కమలా! నువ్వు అన్ని రౌండ్స్‌లోనూ చాలా బాగా చేశావు. కానీ ఇంగ్లీష్ మాత్రం కొంచెం ఇంప్రూవ్ చేసుకోవాలి. ఇక్కడ మేమంతా యూ.ఎస్. భాషే మాట్లాడతాం. అఫ్ కోర్స్... నీకలవాటైపోతుందిలే. ఆ నమ్మకంతోనే నిన్ను సెలెక్ట్ చేసేసాం. నువ్వు ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి... నువ్విప్పుడు ఒక పెద్ద ఎమ్మెన్సీ కంపెనీకి ఎంప్లాయివి. ఇంటా బయటా ఆ విషయం గుర్తుంచుకునే మసలాలి. ఎప్పుడూ 'పోష్'గా మాట్లాడాలి" వివరించాడు జగ్.

"ఒకే సర్" అంది కమల చాలా బుద్ధిగా.

"కాల్ మీ జగ్. ఈ సర్‌లూ అవీ ఇక్కడుండవు"

"రైట్ జగ్" అంది కమల ఆనందంగా.

"గుడ్!" అన్నాడు కోడ్.

"నీకు వన్ మంత్ ట్రైనింగ్ ఉంటుంది. ఆ తర్వాత యూ విల్ బీ ఆన్ బోర్డ్" చెప్పింది విల్.

"థాంక్యూ విల్, కోడ్ అండ్ జగ్, మీరు నన్ను కమ్ అని కాల్ చేయవచ్చు"

"ఎప్పుడెవరిని పిలిచినా కమ్ అనే అంటారనుకుంటాను" సందేహం వెలిబుచ్చింది విల్.

"ఐ మీన్- నా పేరు కమల కదా! అది షార్ట్ అండ్ స్టైల్‌గా... అన్నమాట"

"అలాగైతే నీ పేరు... నీ పేరు టి.కమల కదా! టిక్ అని పిలుస్తామ్ ఎలా ఉంది?"

"యా... ఒకే!"

"రైట్! అయితే నువ్వు మండే జాయిన్ అయిపోవచ్చు! గుడ్‌లక్!" అంటూ ముగించాడు కోడ్.

"థాంక్యూ"

"ఇంకో విషయం. మేమిక్కడ థాంక్యూ అనం. థేంక్స్...అంతే!"

"థేంక్స్, జగ్"

"సీ యా..."

"బబాయ్ టిక్!"

"బాయ్ జగ్... కోడ్... విల్..."

ooo

"మామ్! డాడ్! సిస్! గ్రానీ! ఐ గాట్ ఏ జాబ్!"

"ఇదేం చోద్యం తల్లీ! బయటికి వెళ్ళినప్పుడు బాగానే ఉన్నావు కదా! ఇంతలో ఏమయిందే!"

ముక్కున వేలేసుకుంది 'గ్రానీ' అనబడే కమల బామ్మ.

"ఏమయింది బామ్మా! అక్క బాగానే ఉందిగా!" సందేహం వెలిబుచ్చింది గీత - అదే కమల 'సిస్'.

"వెళ్ళొస్తానమ్మా! దీవించు బామ్మా! అంటూ చక్కగా కాళ్ళకు దణ్ణం పెట్టి వెళ్ళిన పిల్ల, వచ్చేసరికి మామ్, డాడ్ అంటూంటేనూ!" వివరించింది బామ్మ. "ఆ తర్వాత ఒక్క ముక్క అర్థమయితే ఒట్టు! మనం ఇంట్లో తెలుగు తప్ప మాట్లాడం కదా!"

కమల కల్పించుకుని "ఓః అదా! మనమిన్నాళ్ళూ అక్కడే తప్పు చేశాము బామ్మా. ఈ రోజు నుండీ అందరం ఇంగ్లీషులోనే మాట్లాడుకోవాలిట. లేకపోతే నా ఉద్యోగం పోతుంది"

"అక్కా! కంగ్రాట్స్!" చేయి కుదిపేసింది గీత.

"కాల్ మీ సిస్"

"నీకుద్యోగమొస్తే మేమంతా ఇంగ్లీషులో ఎందుకు మాట్లాడాలి?" బామ్మ మళ్ళీ ముక్కున వేలేసుకోబోయింది, కానీ ఇందాక వేసుకున్న వేలు అక్కడే ఉండడంతో ఆ ప్రయత్నం మానుకుని, కమల వివరాలన్నీ చెప్పేవరకూ అక్కడే ఉంచుకోవాలని నిర్ణయించుకుంది.

"అక్కా! సారీ సిస్! నాకు చాలా ఎక్సైటింగ్‌గా ఉంది. కమాన్ ఇంకా చెప్పు. సాల్ ఎంత? నా మంత్లీ ఎంతిస్తావ్?"

"అబ్బా! నువ్వుండవే! కమ్మూ చెప్పమ్మా!" అప్పుడే వంటింట్లోంచి బయటకొచ్చిన 'మామ్' అడిగింది.

"నేనెందుకు ఇంగ్లీషు మాట్లాడాలో ముందది చెప్పు. మీ బామ్మ ఇంగ్లీషు మాట్లాడితేనే నీకుద్యోగమిస్తానన్నారా?"

"బామ్మా! నువ్వు ఆగు. అక్కా చెప్పవే!"

కమల గొంతు సవరించుకుంది. అందరినీ సోఫాలో కూర్చోవలసిందిగా సైగ చేసింది. అక్కడే కూర్చున్న 'డాడ్' పేపర్లోంచి తలెత్తి ఆసక్తిగా వినసాగాడు.

కమల వివరించడం మొదలుపెట్టింది.

మాతృభాషాభిమానం కొద్దీ తనని టెంత్ వరకూ తెలుగు మీడియంలో చదివించారు. ఇంట్లో తెలుగు తప్ప వేరే భాష మాట్లాడరు. ఇన్నాళ్ళూ ఎన్ని ఇంటర్వ్యూలకెళ్ళినా తనకుద్యోగం రాకపోవడానికి కారణం ఇంగ్లీషు సరిగ్గా రాకపోవడమేనట.

అప్పుడు కమల తన బాధ అప్పటికే ఒక కాల్ సెంటర్ ఉద్యోగం చేస్తున్న తన ఫ్రెండు లలితకు చెప్పు

కుని ఏమైనా మంచి స్పోకెన్ ఇంగ్లీషు కోర్సుంటే చెప్పమంది. లలిత అప్పుడు కమలకి జ్ఞానబోధ చేసింది.

"ఇంగ్లీషు మాట్లాడడం కంటే ముందు నువ్వొక పని చేయాలి"

"అదేంటి?" కుతూహలంగా అడిగింది కమల.

"నువ్వు స్వచ్ఛమైన తెలుగు మాట్లాడడం మానేయాలి"

"అదేంటి?" ఆశ్చర్యంగా అడిగింది కమల.

"తెలుగు స్వచ్ఛంగా మాట్లాడేవాళ్ళని 'పోష్' అనుకోరు. వాళ్ళు 'అనెడ్యుకేటెడ్' కింద లెక్క! లేకపోతే చదువుకున్న వాళ్ళెవరైనా తెలుగు మాట్లాడతారా?"

"మరి మా బామ్మ ఆ రోజుల్లోనే గ్రాడ్యుయేటు. మా నాన్న డాక్టరేటు, మా అమ్మ పీజీ, నేను..."

"అదే మరి. ఆ రోజులు వేరు. ఇవి ఎమ్మెన్సీ రోజులు. పని చేసేవాళ్ళంతా తెలుగు వాళ్ళయినా కంపెనీ ఫారెన్‌దో లేక వాళ్ళకో ఫారెన్ క్లయింటో ఉంటే తామే ఇండియన్స్ కాదన్న లెవెల్లో మాట్లాడతారు"

"అయితే ఇప్పుడు నేనేం చేయాలో చెప్పు"


"తెలుగుని పూర్తిగా మర్చిపో! మర్చిపోలేకపోయినా రానట్టు నటించు. ఎక్కువగా ఇంగ్లీషు పదాలు ఉపయోగించు. తెలుగు మాట్లాడినప్పుడు బాగా కష్టపడి ఆలోచించి అక్కడక్కడా కొన్ని పదాలు పడనట్టు నటించి, 'యూ నో వాటై మీన్...' అంటూ మళ్ళీ ఇంగ్లీషులోకి వచ్చేయి"

"ఓకే... నేను... తప్పక... ఐ మీన్... ఐల్ ట్రై మై బెస్ట్... ఇలా చేస్తే నాకుద్యోగం వస్తుందా?"

"గుడ్! కానీ ఇది చాలదు. ఇంకా ఉంది"

కమల బుద్ధిగా వింటోంది!

"లేటెస్ట్‌గా అమెరికాలో వాడుకలో ఉన్న పదాలు తెలుసుకుని అవి వాడుతూ ఉండాలి. దానికోసం పెద్దగా కష్టపడనవసరంలేదు. కాసేపు ఐమాక్స్, షాపర్స్‌స్టాప్ వంటి 'పోష్' చోట్లలో తిరుగుతూ అక్కడ తిరుగుతున్న జనాల వేషభాషల్ని గమనిస్తుండాలి. ఫరెగ్జాంపుల్- డబ్బులు, రూపాయలకు బదులుగా 'బక్స్' అనాలి. అమెరికాలో అలాగే అంటారుట. ఇంకా ఇలాంటివెన్నో ఉన్నాయి. అక్కడ తిరుగుతూ ఉంటే నువ్వే క్యాచ్ చేస్తావు. ఎవరికీ తెలియని కొత్త పదాలెవరు బాగా వాడతారో, వాళ్ళకి 'కమ్యూనికేషన్' బాగా ఉన్నట్లన్నమాట. అన్నిటికంటే ముందు తెలుగుని స్పష్టంగా మాట్లాడడం తగ్గించుకోవాలి. అప్పుడు మనం 'పోష్'! ఎలాంటి జాబైనా వస్తుంది. ఈ రోజుల్లో క్వాలిఫికేషన్ తక్కువున్నా ఫరవా లేదు. 'కమ్యూనికేషన్ స్కిల్స్'



కథా నిలయం
శ్రీకాకుళం

ఉంటే చాలు"

కమల చేతులు జోడించి అర్జునుడి స్టయిల్లో పోజిచ్చింది. అప్పుడు లలిత ఆమె పోజును కూడా సవరించింది.

"నమస్కారం పెట్టటం మన పద్ధతి. అలా చేస్తే ఉద్యోగం రాదు. నువ్వు నాకు ఇవ్వాల్సింది 'హ్యాండ్ షేక్'! ఇంకా ఆనందం ఎక్కువయితే 'ఈద్ ముబారక్' స్టయిల్లో కొద్దిగా కౌగిలించుకుని ముద్దుపెట్టుకోవాలి, ఆడవాళ్ళని మాత్రమే సుమా!"

అప్పుడు కమల లలితకి 'ఈద్ ముబారక్' ఇచ్చింది.

"నో! మామ్, డాడ్, సిస్ అండ్ గ్రానీ, బాగా గుర్తుపెట్టుకోండి. ఇప్పుడు మనమంతా పోష్ అన్నమాట. మనమలా ఉంటేనే నా ఉద్యోగం ఉంటుంది. గీతకుద్యోగం వస్తుంది"

OOO

ఆఫీసుకి వేసుకోవడానికి పోష్ బట్టలు లేవు కమలకు. అందుకని షాపింగ్‌కెడుతూ గీతను, లలితను కూడా రమ్మంది. పెద్దవాళ్ళతో వెళ్ళడం పాత పద్ధతని! కానీ మాటిమాటికీ సెల్‌ఫోను తీసి వాళ్ళమ్మని కన్సల్ట్ చేస్తుంటే "పాపం ఇంకా అలవాటు కాలేదు దీనికి" అని జాలి పడింది లలిత.

వాళ్ళు వెళ్ళిన షాపింగ్ మాల్‌లో ఎక్కడా చీరలు, చుడీదార్లు ఉన్న షాపుల్లేవు. ఎక్కడ చూసినా ప్యాంటుల్లా, స్కర్ట్‌ల్లా ఉన్నాయి. కమల కలవరపడితే లలిత మళ్ళీ గుర్తుచేసింది. "ఇప్పుడు నువ్వు పోష్" అని!

అదే మాల్‌లో ఉన్న బ్యూటీ పార్లర్‌కి తీసుకెళ్ళి ఆమె జడను పొట్టిగా కట్ చేయించింది లలిత. పెద్దవాళ్ళేమంటారోనని కమల మళ్ళీ కలవరపడితే, లలిత సముదాయించింది. "మన పెద్దవాళ్ళని ఎంత కలవరపడితే మనమంత మాడర్న్!"

గీత చాలా ఆరాధనా పూర్వకంగా అన్నీ గమనిస్తోంది.

OOO

'టిక్'గా మారిన కమల మొదటి రోజు ఆఫీసు బయలుదేరింది. మామ్ పూజచేసి కమలకు బొట్టు పెట్టింది. వీలయినంత వరకూ కనబడకుండానే పెట్టినా కమల తుడిచేసుకుంది.

"శుక్రవారం పూటా కుంకం బొట్టుని చెరుపుకుంటారా ఎవరైనా?" బామ్మ ముక్కున వేలేసుకుంది.

"పూజ ఫరవాలేదు! యూ ఎస్‌లో కూడా ప్రేయర్స్ చేసుకుంటారు. అఫ్‌కోర్స్ వాళ్ళ ప్రేయర్ చాలా స్టయిల్‌గా ఉంటుంది, మనలా ప్రిమిటివ్‌గా ఉండదు" అని లలిత అభయమిచ్చిన వైనం కమలకు గుర్తొచ్చింది కాబట్టి పూజకు అడ్డు చెప్పలేదు.

కమల ఆఫీసుకు బయలుదేరినప్పుడు బామ్మ ఎదురొచ్చింది. ఆవిడ విధవరాలవడం వారికేమీ అభ్యంతరం కాదు. ఇలాంటి చాదస్తాలు కమల కుటుంబంలో ఎవరూ నమ్మరు.

"మన సంప్రదాయంలో నిజంగా లేనివి. సాటి ఆడదాన్ని హింసించడం కోసం ఆడవాళ్ళే పాటించీ, పాటించకపోతే దూషించే అలవాట్లకు మనం దూరంగా ఉండాలి" అన్న కమల తండ్రి సిద్ధాంతాన్ని ఇంటిల్లిపాదీ మనస్ఫూర్తిగా పాటిస్తారు.

"బాయ్ గ్రానీ, మామ్, డాడ్, సిస్!" కమల, సారీ! టిక్ క్యాబ్‌లోంచి టాటా చెప్పింది.

ఎదురొచ్చిన బామ్మ ముక్కున వేలుండడం గమనించిన కమల, "బామ్మా- సారీ గ్రానీ, నీ వేలు అలా ఉన్నంతసేపూ నేను మాడర్న్‌గా ఉన్నట్టే! నీకది పర్మనెంట్ చేయడానికి నావంతు కృషి నేను చేస్తాను" అనుకుంటూ కమల చిన్నగా నవ్వుకుంది.

OOO

"గుడ్ మార్నింగ్ విల్, హౌ ఆర్ యూ?"

"గుడ్ మార్నింగ్, హూ ఆర్ యూ?"

"దిస్ ఈస్ టిక్! నా ఆఫర్ లెటర్ చూడండి" కమల (టిక్ ఆఫీసువారికే కానీ మనకు కాదు!) కొంచెం డల్ అయింది. ఇంటర్వ్యూలో అంత బాగా మాట్లాడింది, ఇప్పుడు గుర్తుపట్టనట్టు ప్రవర్తిస్తోందేంటబ్బా అని ఆలోచిస్తోంది.

"ఓ టిక్! నేను గుర్తుపట్టనేలేదు. నువ్వు చాలా మారిపోయావె! గుడ్! యూ లుక్ గ్రేట్!" విల్ చేయి కుదిపి ఆఫీస్‌లో అందరికీ పరిచయం చేసింది. అందరూ తెలుగువాళ్ళలాగానే ఉన్నా వాళ్ళ పేర్లు మాత్రం లూసీ, సామ్, కాన్, పీట్ ఇలాగే ఉన్నాయి. ఎవరివీ అసలు పేర్లు కావు. అన్నీ క్లయింట్స్‌కు నచ్చేలా మార్చుకున్నవే! కమల అక్కడ టిక్‌గా పరిచయమయింది. అంతా చాలా బాగా పలకరించారు. కమలకు చాలా ఉత్సాహంగా ఉంది. ఇన్నాళ్ళకి తను ఉద్యోగస్తురాలయింది!

ట్రయినింగు మొదలయ్యాక కమల ఎన్నో కొత్త విషయాలు తెలుసుకుంది. కమ్యూనికేషన్, నెగోసియేషన్, డిసాస్టర్ మానేజ్‌మెంట్, డిస్ప్యూట్ రిసల్యూషన్ వగైరాలు నేర్చుకున్నప్పుడు కమలకు ఇంట్లో అమ్మ, బామ్మ, అత్తవారింట్లో ఎలా మసలుకోవాలో చెప్పేవాటికి పేర్లు తెలిసాయి.


కానీ అమ్మ, బామ్మ చెప్పినప్పుడు కన్నా ట్రయినింగులో ఎక్కువ బాగుంది. దానికి కారణం, చెప్పే పద్ధతి! ట్రయినింగులో సరదాగా అందరిచేతా చిన్న చిన్న నాటక ప్రదర్శనలు చేయించేవారు. అందరికీ ఒక సమస్య ఇచ్చి గ్రూపుల్లో కూర్చుని వాటికి పరిష్కారం ఆలోచించమనేవారు. ఆ పరిష్కారాల్ని తరువాత అంతా కలిసి చర్చించేవారు.

తరువాత కమల ప్రాజెక్టుల గురించి తెలుసుకుంది. ప్రెజెంటేషన్లు చేయడం నేర్చుకుంది. స్వతహాగా తెలివైనది, చురుకైనది కావడంతో అన్నింట్లో చాలా ఉత్సాహంగా పాల్గొనేది. ట్రయినింగు పూర్తయేసరికి కమల చురుకుదనం అందరినీ ఆకట్టుకుంది.

కమల ప్రాజెక్టు మేనేజర్ జగ్. ఆయన కమలను పిలిచి, "టిక్! నీ పెర్ఫార్మెన్స్ రిమార్కబుల్‌గా ఉంది! నీ గురించి నాకు చాలా మంచి రిపోర్ట్ వచ్చింది. అందుకే నువ్వు కొత్తయినా నిన్ను క్లయింటు దగ్గరికి పంపించాలనుకుంటున్నాను. మన ప్రాజెక్టు ప్రెజెంటేషన్‌కి ఆర్ యూ

## తగ్గని క్రేజ్!!

బాలకృష్ణ చిత్రం 'ఒక్క మగాడు' ఘోరపరాజయం అందరికీ తెలుసు. ఇలాంటి ఫ్లాప్ సినిమా తర్వాత కూడా బాలకృష్ణ కెరీర్‌లో పెద్దగా మార్పు లేదనడానికి తాజా ఉదాహరణ- 'పాండురంగడు' సినిమా ప్రదర్శన హక్కులపై క్రేజ్ కనిపించడమే. ముంబాయికి చెందిన ఓ సినిమా పంపిణీ సంస్థ 'పాండురంగడు' సినిమాని 22 కోట్లకి కొంటున్నట్టు ఫిలింనగర్ వార్తలు చెబుతున్నాయి. ఈ రేటు కేవలం ఆంధ్రప్రదేశ్‌లో ప్రదర్శనకి మాత్రమే. ఇంకా డబ్బింగ్, రీమేక్, ఓవర్సీస్ రైట్స్, శాటిలైట్ రైట్స్... లాంటివి ఇంకా బిజినెస్ జరగాల్సి వుందిట.



రెడీ?"

ooo

క్యాబ్ సెక్యూరిటీ గేట్ ముందు ఆగింది. కమల, లూసీ ఐడీ కార్డులను చూపించారు. గేట్ తెరుచుకుంది. లోపల మళ్ళీ సెక్యూరిటీ ఉంది. అక్కడ వాచ్‌మన్ కమల, లూసీలను దిగమని సైగ చేసాడు. వాళ్ళిద్దరూ దిగి వాచ్‌మన్‌ని అనుసరించి అక్కడే ఉన్న చిన్న సెక్యూరిటీ బిల్డింగ్‌లోకి వెళ్ళారు. అక్కడ ఒక కౌంటరు వెనుక ఉన్న మరో సెక్యూరిటీ వాళ్ళ ఐడీలను చెక్ చేసాడు. ఆ తరువాత ఫోనులో ఎవరితోనో మాట్లాడాడు. అప్పుడు వాళ్ళ పేర్లు కనుక్కుని తన ముందున్న కంప్యూటర్‌లో టైపు చేసి రెండు స్టిక్కర్లు ప్రింటు తీసి ఇచ్చాడు. వాటి మీద వారి పేరు, ఆ కింద 'విజిటర్' అని ఉంది. ఆ స్టిక్కర్ని వాళ్ళ షర్టులకతికించుకుని వారు చుట్టూ చూశారు. అదో పెద్ద క్యాంపస్. వారికి కొన్ని అడుగుల దూరంలో ఒక పెద్ద బిల్డింగు ఉంది. అది ఎంతో ఆధునికంగా, అందంగా ఉంది. బిల్డింగుకి అటూ ఇటూ మరో రెండు చిన్న బిల్డింగులున్నాయి. అవి కూడా ఎంతో బాగున్నాయి.

వాచ్‌మాన్ వచ్చి హిందీలో "అదే ఆఫీసు. ఆ పక్కన ఉన్నవి రెండూ స్టాఫ్ క్వార్టర్స్. ఒక పక్క జెంట్సు, మరో పక్క లేడీస్. అవి పెళ్ళి కాని వారికి మాత్రమే ఇస్తుంది మా కంపెనీ. సింగిల్ రూమ్ హాస్టల్సన్నమాట" అంటూ అడక్కుండానే ఎక్స్ట్రాగా ఇన్ఫర్మేషన్ ఇచ్చిన అతని ఐడీ కార్డు మీదున్న పేరుని కుతూహలంగా చదివింది కమల.

"వెంకటయ్య"!

రాజధానిలో తెలుగు మాట్లాడితే బతుకుతెరువుండదని తెలుసుకుని ఇంగ్లీషు మాట్లాడే ధైర్యంలేక తనకు చేతనయినంత మాడర్న్‌గా హిందీలో సంభాషిస్తున్న అతడిని మనసులో అభినందించకుండా ఉండలేకపోయింది కమల.

లూసీ, కమల లోపలికి నడిచారు. తలుపు దగ్గర మరో సెక్యూరిటీ ఉన్నాడు. అతడూ హిందీలోనే మాట్లాడుతున్నాడు. 'యాదన్న' పేరు చూసి చిన్నగా నవ్వుకుంది కమల. యాదన్న దగ్గరున్న పుస్తకంలో తమ పేర్లు, వచ్చిన సమయం రాయించుకుని సంతకాలు తీసుకున్నాడు.

ఇదే అనుభవం వారికి ప్రతి ఫ్లోరులోనూ, ప్రతి తలుపు ముందూ అయింది. అరడజను సంతకాల తరువాత వారు మేనేజర్‌ను కలుసుకోగలిగారు. ఆవిడ వారిని సాదరంగా ఆహ్వానించి, కుశల ప్రశ్నలు వేసి, కాన్ఫరెన్స్ రూముకు తీసుకెళ్ళింది. మరో మూడు సంతకాలనంతరం కమల, లూసీలు కాన్ఫరెన్సు రూములో అడుగుపెట్టారు.

ఆ తరువాత లాప్‌టాప్ తెరిచి, వారి పని మొదలు పెట్టారు. రెండు గంటలనంతరం ఇద్దరూ తృప్తిగా నిట్టూర్చారు. ప్రెజెంటేషను ఎంతో బాగా కొనసాగింది. వారి స్పందన కూడా అనుకున్న విధంగానే ఉంది. వీరి ప్రోడక్టు క్లయింటుకు నచ్చినట్లే ఉంది. ప్రస్తుతం ఒక అరగంట 'టీ బ్రేక్' తీసుకున్నారు. క్యాంటీనుకి దారి చూపించి ఈ అర గంటా క్యాంపస్ అంతా తిరిగి చూడమని చెప్పి మేనేజరు కూడా క్యాంటీన్ వైపు దారి తీసింది.

కమల అనుసరించబోతే లూసీ తనను వెనక్కు లాగింది. "టీ కన్నా ముందు నాకు వేరే పనుంది, అక్కడకెడదాం" అని చిటికెన వేలు చూపించింది. కమల కూడా సరేనని బిల్డింగుని చూస్తున్నట్టుపోజు పెట్టి ఇద్దరూ తలుపులను పరికించి చూడసాగారు. చివరకు ఎవరినైనా అడుగుదామని నిర్ణయించుకున్నారు.

అప్పుడే అటుగా స్కర్టు, టాప్, హై హీల్సు వేసుకుని స్టయిల్‌గా వస్తున్న ఒకమ్మాయిని చూసి, లూసీ "ఎక్స్‌క్యూస్‌మీ!" అని పలకరించింది.

లిల్లీ (ఐడీ కార్డు మీద ఆ పేరే ఉందండీ!) వారికేసి చిరు మందహాసం చేస్తూ ప్రశ్నార్థకంగా చూసింది.

"వేర్ ఈస్ ద లూ?"

లిల్లీ మొదట ఆశ్చర్యంగా చూసింది. 'మీకెలా తెలుసు?' అన్నట్టుంది ఆమె ముఖ భావం. ఆ తరువాత "ప్లీజ్ ఫాలో మీ" అంటూ దారి తీసింది. ఇద్దరూ కృతజ్ఞతాపూర్వకంగా ఆమె వెంట నడిచారు. కానీ మరీ అంత తొందరగా ఎవరిపట్లా కృతజ్ఞతా భావం పెంచుకోరాదని త్వరలో తెలుసుకున్నారు!

లిల్లీ వారిని ఒక తలుపు దగ్గరకు తీసుకెళ్ళింది. అక్కడ సెక్యూరిటీ సంతకం తీసుకున్నప్పుడు, కమల జాలిగా లిల్లీ వంక చూసింది. 'దీనికి కూడా సంతకమేనా!'

లోపల అడుగుపెట్టి ఇద్దరూ ఉలిక్కిపడ్డారు. అక్కడున్నది ఒక ఆఫీసు రూము. అదృష్టం కొద్దీ, తలుపు మూసి ఉంది. తలుపు మీద 'ఎమ్.శ్రీనివాసులు' అని అందంగా రాసి ఉంది. కమల, లూసీలు అర్థం కానట్టు లిల్లీ వంక చూశారు.

"హీ ఈస్ ద లూ హియర్!"


వారు ఒకళ్ళనొకళ్ళు అర్థం చేసుకోవడానికి కొంచెం సేపు పట్టింది. కమల, లూసీల మొహాలు కొద్దిగా ఎర్రబడ్డాయి. విషయమేమిటంటే, శ్రీనివాసులు అనబడే ఆయనను ఆఫీసులో వారంతా చిన్నగా 'లూ' అని పిలుస్తారు!

విషయం అర్థమయినా, అవసరమింకా తీరలేదు కాబట్టి లూసీ 'నో! నో!' అంటూ బయటకు దారి తీసి, చిన్నగానే నవ్వడానికి ప్రయత్నిస్తూ "ఐ మీన్ ద రెస్ట్ రూమ్" అని చెప్పింది. కమల నవ్వాపుకోవడానికి ప్రయత్నిస్తూ, మనసులో 'ఇప్పుడు లేటెస్టిదనుకుంటాను. అందుకే పాపం లిల్లీకి అర్థంకాలేదు' అనుకుంది.

లిల్లీ పెద్ద బల్బు వెలిగినట్టు ఎక్స్‌ప్రెషనిచ్చి "ఓహ్! ఐయామ్ సో సారీ! ప్లీజ్ ఫాలో మీ" అంటూ మళ్ళీ దారి తీసింది. ఇద్దరూ మరోసారి కృతజ్ఞతా పూర్వ

## ఆ ఇమేజ్ ఇష్టంలేదు

ఇటీవల వచ్చిన 'రేస్'లో 'సెక్సీ లేడీ' అనే పాట కత్రినా కైఫ్‌కి తెగ పాపులారిటీ తెచ్చేసింది. అలాగే రాబోయే 'బ్లూ' సినిమా కోసం ఆమె చేస్తున్న ఐటమ్ నంబర్ బాలీవుడ్‌లో ఇప్పటి దాకా వచ్చిన పాటలకంటే ఖరీదైన పాట అంటున్నారు బాలీవుడ్ జనాలు. అయితే కత్రినాకి మాత్రం ఇలాంటి గ్లామరస్ ఇమేజ్ కన్నా ఉత్తమ నటిగా పేరు తెచ్చుకోవాలనీ, మన పొరుగున సహజమైన అమ్మాయిలా కనిపించాలని బోల్డు కోరిగ్గా ఉందిట. కత్రినా కోరిక తీరుతుందా మరి!



కంగా ఆమె వెంట నడిచారు. నడుస్తూనే ఉన్నారు. ఎందు కంటే లిల్లీ బిల్డింగు బయటకి దారితీసింది. ఆశ్చర్యంగా ప్లస్ జాలిగా కమల, లూసీ ఆమెను అనుసరించారు. 'పాపం! రోజూ ఇంత దూరం ఇక్కడి ఆడవాళ్ళంతా ఎలా నడుస్తున్నారో, ఎన్ని సార్లు నడుస్తారో!' అను కూంటూ.

వారి ప్రయాణం ముగిసేవరకూ తెలియలేదు. ముందు తమమీద తాము జాలి పడవలసిన అవసరమెం తయినా ఉందని! ఒక అరకిలోమీటరు ప్రయాణించేక లిల్లీ వారినో బిల్డింగుకి తీసుకెళ్ళింది. అది లేడీస్ హాస్టల్. వారికి గ్రౌండ్‌ఫ్లోరు చూపించమని సెక్యూరిటీకి చెప్పి సెలవు తీసుకుంది. అక్కడ మళ్ళీ సంతకాలు. కొత్త విజి టర్ పాసులు కూడా తీసుకుని ఇద్దరూ లోపల అడుగు పెట్టి తెల్లమొహాలు వేసారు!

అది ఒక చిన్న డిస్పెన్సరీ! లోపల కొన్ని బెడ్స్ ఉన్నాయి. బయట ఒక ఆయా ఉంది. "డాక్టరింకా రాలేదు!" అని హిందీలో చెప్పింది 'రాములమ్మ'.

"ఫరవాలేదు! లోపలికెళ్ళచ్చా?" హిందీలోనే అడి గింది లూసీ చిటికెన వేలు చూపిస్తూ జాలిగా. సంతకా నంతరం, ఇద్దరినీ లోపలికి పంపించింది ఆయా. వారి ద్దరూ పని ముగించుకుని అక్కడ మంచాలని చూసి హాయిగా నవ్వుకున్నారు.

"పాపం లిల్లీ రెస్ట్ రూమంటే మనం పడుకోవాలని అనుకుంటున్నామనుకుందేమో!"

ఇద్దరూ నవ్వుకుంటూ బయటకు వచ్చారు. కమల అప్పుడు తన సందేహం వెలిబుచ్చింది (ఇంగ్లీషులోనే సుమా!), "లిల్లీ అంత పోష్‌గా ఉంది కదా, మరామెకి మనం చెప్పింది ఎందుకు అర్థం కాలేదు? అంటే లేటెస్టు వాడుకలో ఇంకేమైనా ఉందా మనకు తెలియనది? అందుకే లిల్లీ ఈ పదాలను అప్పుడే మర్చిపోయిందా?"

లిల్లీ సాలోచనగా "గుడ్ క్వశ్చన్" అంది.

○○○

"లాలాలూ... లాలాలూ... లాలాలూ, లాలాలూ, లాలాలూ!"

క్యాబ్ దిగి ఇంట్లోకి వస్తున్న కమల పాతాళభైరవి లోని పాట వినిపించగానే 'లూ' గుర్తుకొచ్చి నవ్వు కుంటూ వచ్చింది. తెలుగు సినిమాలూ, అవి కూడా పాతవి పెట్టుకుంటే ఈ మధ్యన మండిపడే కమల నవ్వుతూ ప్రవేశించేస రికి బామ్మ ముక్కున వేలేసుకుంది. ఎందు కైనా మంచిదని గీత టీవీ కట్టేసింది.

"ఫర వాలేదు బామ్మా! నీకు నచ్చిన సినిమా చూసుకో!"

బామ్మ ముక్కున వేలునలాగే ఉంచదలుచుకుని కమల చెప్పే విషయాలని ఆసక్తి వినసాగింది.

కమల వాళ్ళమ్మనీ నాన్ననీ పిలిచి ఆ రోజు తన అను భవాలను అన్నీ పూసగుచ్చినట్టు ఆసక్తిగా వివరించి,


"దీనిని బట్టి మనం తెలుసుకోవలసినదేమిటంటే ఈ రోజు పోష్ అనుకున్నది రేపటికందరూ మర్చిపోతు న్నారు. ఒకరు ఏదైనా మొదలుపెడితే అందరూ అదే ఫాలో అవుతారు. అందుకే మనకు నచ్చినట్టుండడమే పోష్ అన్నమాట"

"చక్కగా చెప్పావు తల్లీ!" బామ్మ కాసేపు ముక్కు నున్న వేలుకి విరామం ఇచ్చి కమలను ముద్దాడి, మళ్ళీ వేసుకుంది. "ఎంత పెద్దదానివైపోయావే!" అంటూ, "కానీ నాదొక చిన్న సందేహం. బాత్రూం ఎక్కడుందని అడిగితే ఎవరైనా చూపించేవారేమో కదా?"

"నిజమే సుమా! మాకా ఆలోచనే రాలేదు!"

పాశ్చాత్య దేశాల్లో వారి వీలునూ సంప్రదాయా లనూ బట్టి వారికోసం వారు తయారుచేసుకున్న జీవన సంప్రదాయాలను, మనం గుడ్డిగా అనుసరించినంత కాలం మనకిలాంటి వింత అనుభవాలు ఎదురవుతూనే ఉంటాయన్న సత్యాన్ని గుర్తుచేస్తున్నట్టు బామ్మ మళ్ళీ ముక్కున వేలేసుకుంది.

○



## ఐశ్వర్య సిన్సియారిటీ

**ఐ**శ్వర్యారాయ్ టాప్ హీరోయిన్ అని అందరికీ తెలుసు. అంతటి టాప్ స్టార్ కూడా ఎలాంటి ఇన్హిబిషన్ లేకుండా మాట్లాడడం ఆశ్చర్యం కలిగిస్తుంది. 'రోబో' సినిమా గురించి మాట్లాడుతూ- 'ఇది పూర్తిగా రజనీకాంత్-శంకర్‌ల స్టయిల్‌లో రూపొందే వినోదాత్మక చిత్రం. నాకు చెప్పుకోదగినంత గుర్తింపు వున్నా లేకపోయినా ఈ సినిమా చేయాలనే అనుకున్నాను. చేస్తున్నాను. ఎందు కంటే గతంలో కూడా శంకర్-రజనీల కాంబినేషన్‌లో నన్ను అడిగారు. కార ణాల వల్ల కాదనాల్సి వచ్చింది. కానీ ప్రతిసారీ అలా తిరస్కరించడం భావ్యం కాదని ఈ సినిమాని చేయడానికి ఒప్పుకున్నాను. రజనీకాంత్ లాంటి సూపర్ స్టార్‌తో నటించడమూ అదృష్టంగా భావిస్తున్నాను' అంటోంది ఐశ్వర్య.